



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

గురువారం 15 మే 2025 పేజీలు 10


### గిరిజన తాండాలకు బిటి రోడ్ల నిర్మాణం

# పూర్తయ్యేదెన్నటికో..!

- మాడ్గుల మండలంలోని గిరిజన తాండాలకు గత ప్రభుత్వహాయంలో ఎస్‌టిఎస్‌డిఎఫ్ నిధులు రూ.7.2కోట్ల నిధులతో బిటి రోడ్లు మంజూరు
- రోడ్ల నిర్మాణానికి నర్సంపల్లి చౌరాస్తాలో కంకర డంప్‌చేసి యేడాదిన్నర గడుస్తున్నా నేటికి నిర్మాణ పనులు మొదలెట్టని కాంట్రాక్టర్
- నిధుల లేమితో ఎక్కడి పనులు అక్కడే నిలిచి వెక్కిరిస్తున్న బిటి రహదారుల శిలాఫలకాలు
- వర్షాకాలం ఆసన్నమవుతున్న తరుణంలో గిరిజన తాండాల బిటి రోడ్లు వెంటనే పూర్తి చేయాలంటున్న స్థానికులు



చెట్లగుట్టతాండ వైపు, దుబ్బతాండ వైపు కంకర పర్చి వదిలేసిన కాంట్రాక్టర్



నర్సంపల్లి చౌరాస్తాలో బిటిరోడ్ల నిర్మానానికి కాంట్రాక్టర్ నిల్వ వుంచిన కంకర

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 14): మాడ్గుల మండలంలోని జర్పుల తాండ, కూభ్యతాండ, పల్గుతాండ, నర్సంపల్లి, ఇర్విన్, కలకొండ గ్రామపంచాయతిల పరిధిలోని వివిధ గిరిజన తాండాల రహ దారులను బిటిగా మార్చేం దుకు గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఎస్‌ఎస్ డిఎఫ్ నిధులు 7కోట్ల 2లక్షల రూపాయల నిధులు మం జూరు చేస్తూ ఉత్త ర్వులు వెలువరించింది. దీంతో ఆయా తాండాల బిటిరోడ్ల నిర్మా ణాలకు అప్పటి కల్వకుర్తి ఎమ్మెల్యే 2023 జూలై నెలలో భూమిపూజ చేశారు. మిగతా 2లో

### ప్రజా సంక్షేమానికి

## పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్

- పారదర్శకమైన పాలన అందిస్తున్నాం
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 14): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మిగతా 2లో

### అక్రమ నిర్మాణాలకు

## శంషాబాద్ కేరాఫ్ అడ్రస్

- చూసీ చూడని ధోరణిలో మున్సిపాలిటీ అధికారులు
- మున్సిపల్ అధికారుల మౌనం వెనుక మతలబు ఏమిటో



శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 14) : ఇటీవల శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో విపరీతంగా భారీ నిర్మాణాలు చేపడుతున్నారు. అక్రమ నిర్మాణాలకు శంషాబాద్ కేరాఫ్ అడ్రస్ గా మారిందని అనుకుంటున్నారు. అడ్డుకోవాల్సిన అధికారుల జాడ కనిపించడం లేదు. అక్రమ నిర్మాణాలను పట్టించుకోకపోవడంపై అనేక విమర్శలు వస్తున్నాయి. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో చిన్న ఇల్లు నిర్మించాలంటే నానా తంటలు పడాల్సి వస్తుంది. బహుళ అంతస్తుల అంతస్తుల నిర్మాణాలు జరుగుతుంటే ఎందుకు అధికారులు ఆపడం లేదని స్థానికులు ప్రశ్న, ఈ నిర్మాణాలు చేపడుతుంటే అధికారులకు కనిపించడం లేదా? మిగతా 2లో

# ప్రజా సంక్షేమానికిపెద్దపీట వేస్తున్న కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి...** బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో లబ్దిదారులకు ఎమ్మెల్యే కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. షాద్‌నగర్ మున్సిపాలిటీతో పాటుగా ఫరూఖ్‌నగర్ మండలానికి చెందిన 190 మంది లబ్దిదారులకు రు. 1కోటి 90 లక్షల 22 వేల 40 ల విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ నిరంతరం అండగా ఉంటుందన్నారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తుందన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజల మనస్సులను చూరగొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి కొందరు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని అన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత ఖర్చయినా వెచ్చించడానికి సిద్దంగా ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రు.500 కే గ్యాస్ సిలిండర్, చౌకదర దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రభుత్వం ముందుకుపోతుందన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముభారక్ వంటి పథకాలు పేదల పాలిట వరంగా మారుతున్నాయన్నారు. రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తూ పారదర్శకమైన పాలన సాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫరూఖ్‌నగర్ తహసీల్దార్ పార్థసారథి, డీటీ ఆనంద్‌సింగ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నాయకులు అగ్గనూరు బస్వం, చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, బాల్‌రాజ్‌గౌడ్, శ్రీనివాస్, ప్రవీణ్, రాజు, శ్రీశైలం, సుదర్శన్, అశోక్, సురేష్‌గౌడ్, దిలీప్, గంగనమోని సత్తయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## అల్కాపూర్ టౌన్షిప్‌లో ప్రజాభిప్రాయ సేకరణ



మణికొండ మేజర్ న్యూస్ (మే 14): ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని బిఆర్ ఎస్ పార్టీ నాయకులు గుడ్ మణికొండ పేరిట ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు అల్కాపూర్ టౌన్‌షిప్ రోడ్ నెంబర్‌లో 4లో స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సెక్టార్ వన్ డి బ్లాక్ రోడ్ నెంబర్ 4లో పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు. అల్కాపూర్ టౌన్షిప్ వాసులు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న విషయాన్ని హైదరాబాద్‌మెట్రో వాటర్ వర్క్స్ అధికారుల దృష్టికి తేవడం ద్వారా తగు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీతారాం దూళిపాళ, కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాద్‌రె డ్డి, రాజేంద్రప్రసాద్, సంఘం శ్రీకాంత్, భానుచందర్, ఆరిఫ్ మహమ్మద్, శ్రీధర్, షైక్ ఆరిఫ్, సుమనళిని, చెరుకూరి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ నిర్మాణాలకు

# శంషాబాద్ కేరాఫ్ అడ్రస్



**మొదటిపేజీ తరువాయి...** కావాలనే అటువైపు చూడడం లేదా? అంటూ స్థానికంగా ప్రశ్నలు వస్తున్నాయి. చెరువులు, కుంటలు, నాలాలు కబ్జా చేస్తే నగరంలో హైడ్రా పేరుతో ఓ వింగ్గను తయారు చేశారు. నాలాలపై కబ్జా చేసిన నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తూ వాటిని కాపాడుతున్నారు. కానీ నిబంధనలకు విరుద్దంగా నిర్మాణాలు చేస్తున్న సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలో చర్యలు చేపడితే వాటిని పూర్తి చేయకుండా ఉంటారని స్థానికులు అంటున్నారు. కాబట్టి ఇక్కడ నిర్మిస్తున్న ఈ భారీ నిర్మాణాలను సంబంధిత అధికారులు వెంటనే అడ్డుకోవాలని స్థానికులు అంటున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని కొన్నిటిపై ఆగమేఘాలపై అధికారులు చర్యలు తీసుకుంటున్న అధికారులు మరికొన్నింటిపై కట్టడలపై పట్టించుకోవడం లేదని స్థానికుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తమ మాట వింటే ఒక లెక్క తమ మాట వినకుంటే మరో లెక్క అన్నట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి మొత్తం 111 జీవో పరిధిలోకి వస్తుంది ఇక్కడ ఈ పరిధిలో ఉన్న ఏరియాలో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు లేవు చట్టవిరుద్దంగా కట్టుకుంటే వాటిని తొలగించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులకు ఉంటుంది కానీ అధికారులు అదేమీ పట్టించుకోకుండా ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారు. అక్రమ కట్టడాల మీద ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవు శంషాబాద్ లో ఇటీవల నేషనల్ హైవే పక్కన ఓ భారీ కట్టడం పై అధికారులు చర్యలు తీసుకొని కూల్చివేశారు. కానీ మిగతా చోట్ల ఎన్నో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న వాటి జోలికి వెళ్లడం లేదని స్థానికులు అంటున్నారు. కొందరైతే ఏకంగా సెల్లార్లు తీసి సెల్లార్లో షాపులుగా ఏర్పాటు చేసి వాటిని ఇతరులకు కిరాయికి ఇస్తున్నారు. దానివల్ల షాపులు ఉండడం వల్ల వాహనదారులు రోడ్లపై వాహనాలు నిల్పాల్సి వస్తుంది రోడ్లపై నిలిపిన వాహనాల వల్ల భారీగా ట్రాఫిక్ స్తంభించి స్థానికులకు తలనొప్పిగా మారిందని స్థానికులు అంటున్నారు.

శంషాబాద్ లోని మధుర నగర్, ఆర్.బి నగర్ ఫిరంగి నాలా వైపు, ఆదర్శనగర్, సామా ఎన్ క్లేవ్, రాయల్ విల్లా, ఊట్ పల్లి, తొండిపల్లి, గొల్లపల్లి, అనేక ప్రాంతాల్లో ఎన్నో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి, వీటి వైపు అధికారులు కన్నెత్తి చూసిన పాపాన పోవడం లేదు నిర్మాణదారులకు అధికారులకు మధ్య అవినీతి లావాదేవీ కారణంగానే చర్యలు తీసుకోవడం లేదని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఒకవేళ అదే కాకపోతే నేషనల్ హైవే పైన ఆ ఒక్క బిల్డింగ్ పైనే చర్యలు తీసుకొని మిగతా ఎందుకు వదిలేశారు ? మిగతావి అక్రమ నిర్మాణాలు కావా ? మరి అది ఒక్కటే అక్రమ నిర్మాణము అని అధికారులు తేల్చారా ? అధికారులు ఉద్దేశపూర్వకంగానే జీఓ 111 ట్రిబుల్ వన్ జీవో కు తుట్లు పొడుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి, ఇప్పటికైనా ఉన్నత అధికారులు ఈ విషయంపై జోక్యం చేసుకొని వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు



డిమాండ్ చేస్తున్నారు. ఉదాసీనంగా వ్యవహరిస్తున్న అధికారులపై కూడా చట్టపరంగా శాఖ పరంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. మున్సిపల్ కమిషనర్ వివరణ కోరగా.. నేను అందుబాటులో లేను మున్సిపల్ టిపిఓని అడగాలని తెలిపారు. మున్సిపల్ టిపిఓనూ వివరణ అడగగా దురుసుగా ప్రవర్తిస్తు పొంతన లేని సమాధానం ఇస్తున్నారు.వెంటనే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

### గిరిజన తాండాలకు బిటిరోడ్ల నిర్మాణం

# పూర్తయ్యేదెన్నటికో..!

**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండ నుండి పిడబ్లుడి రోడ్డు వరకు బిటిరోడ్డుకు కోటి 62లక్షల రూపాయలతో, అదే విధంగా కూభ్యతాండ నుండి చెట్లగుట్టతాండ వరకు 90లక్షల రూపాయలతో చేపట్టే బిటిరోడ్ల నిర్మాణాలతో పాటు నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని జాల్వంపుతాండ మీదుగా చౌటకుంటతాండ వరకు కోటి 80లక్షల రూపాయలతో బిటిరోడ్డుకు, అదేవిధంగా జర్పులతాండ గ్రామపంచాయతి పరిధిలోని మక్తతాండ నుండి జర్పులతాండ వరకు 90లక్షల రూపాయలతో, జర్పులతాండ నుండి పిఆర్ రోడ్డు వరకు కోటి 80లక్షల రూపాయలతో బిటిరోడ్లు మంజూరుకాగా ఆర్కపల్లి - మాడ్గుల ప్రధాన రహదారిని అనుసరించి డిఎల్ఐ కాలువ పక్కనుండి పడమటితాండ మీదుగా జంగవాల్యతాండ వరకు, ఇర్విన్ నుండి గాంగ్యనగర్ తాండ వరకు, కలకొండ నుండి శెనిగెలగుట్టతాండ, గోప్యతాండలకు ఎస్టీ ఎస్‌డి ఎఫ్ నిధులతో బిటిరోడ్లు మంజూరయ్యారు. ఆయా తాండాలకు మంజూరైన బిటిరోడ్లకు టెండరింగ్ ప్రక్రియ ముగిసి అక్కడక్కడ కల్వర్టుల నిర్మాణం, జంగిల్ కటింగ్ వంటి పనులు చేపట్టిన రోడ్డు నిర్మాణ కాంట్రాక్టర్లు ఆ తరువాత ఎక్కడి పనులు అక్కడే వదిలేయడంతో గిరిజన తాండాలకు బిటిరోడ్ల నిర్మాణం అందని ద్రాక్షగానే మారుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుతాండాల బిటిరోడ్ల నిర్మాణానికి అవసరమైన కంకరను నర్సంపల్లి చౌరాస్తాలో నిల్వ చేసి తూర్పున దుబ్బతాండ వైపు, పడమర చెట్లగుట్టతాండ వైపు కొంతమేర కంకర పరిచి వదిలేశారు. అదేవిధంగా చౌటకుంటతాండ సమీపంలోని వాగుపై వంతెన నిర్మాణం పూర్తిదశలో ఉన్నప్పటికి ఇంకను కొంతమేర పనులు అసంపూర్తిగా నిలిచాయి. వర్షాకాలం ఆరంభ సమయం ఆసన్నమవుతున్న తరుణంలో గిరిజన తాండాలకు మంజూరైన బిటిరోడ్లను వెంటనే పూర్తిచేయించేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవచూపాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## చేసిన మంచే శాశ్వతం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 14): సమాజంలో మనం చేసిన మంచి పనే చరిత్రలో శాశ్వతంగా నిలుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ప్రకృతి ధర్మాన్ని కాపాడుతూ సమాజానికి అవసరమయ్యేవిధంగా ముందుకు పోవాలన్నారు. నేటి సమాజంలో ఆలయాలు కట్టడం గొప్ప విషయంకాదని, ప్రతి ఒక్కరిలో ధర్మాన్ని పాటించాలన్న దృఢసంకల్పం ఉండాలన్నారు. మనం చేసే పనులన్నింటినీ ఆ భగవంతుడు చూస్తూ ఉంటాడని, చేసిన తప్పులకు పరిహారం అనుభవించకతప్పదన్నారు. ఎలికట్ట గ్రామంలో ఆధ్యాత్మిక శోభతో గ్రామస్తులంతా ఏకమై దేవాలయాలను పునఃప్రతిష్ఠ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి

# అంకిత భావంతో పని చేయాలి

## ◆జిల్లా ఏస్పీ కె. నారాయణరెడ్డి పెద్దేముల్ పోలీస్ స్టేషను లకస్మిక తనిఖి




పెద్దేముల్ పోలీస్ స్టేషన్ లో రికార్డులు పరిశీలిస్తున్న ఎస్పీ నారాయణ రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( మే 14):** ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి మరింత అంకిత భావంతో పనిచేయాలని వికారాబాద్ జిల్లా ఏస్పీ కె. నారాయణరెడ్డి అన్నారు. బుదవారం పెద్దేముల్ పోలీస్ స్టేషను అకస్మీక తనికి చేశారు. ముందుగా స్టేషన్లోని రికార్డులను, సిబ్బంది పనితీరు, అందుబాటుల్లో ఉన్న వసతులు, పెండింగ్లో ఉన్న కేసులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఏస్పీ నారాయణరెడ్డి ఎ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చె ప్రతి ఒక్కరికి మెరుగైన సేవలు అందిచాలని సూచించారు .పెండింగ్లో ఉన్న ఫైల్లను త్వరతగతిన పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని, శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నేరాల నియంత్రణకు పత్యేక కార్యచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కేసులు చేదించాలని, ప్రజలతో సత్సంబందాలు కలిగి ఉండాలని ఎస్పీ సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. 'అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది క్రమశిక్షనతో విధులు నిర్వహించాలని తెలియచేశారు. అంతే గాకుండా పోలీస్ స్టేషన్ తనితీరును మెరుగుపరుచడంతో పాటు ప్రజలకు మరింత జ వాబుదారిగా ఉండేల చుడాలన్నారు. వారితో పాటు తాండూరు డీఏస్పీ బాలకృష్ణరెడ్డి, తాండూరు రూరల్ సీఐ నగేష్, పెద్దేముల్ ఎస్ఐ -శ్రీదర్రెడ్డి తదితరులు ఉన్నారు.

# అంతరాష్ట్ర చెక్ పోస్ట్ తనిఖీ

- ఇతర రాష్ట్రాల నుండి వరి ధాన్యం ఒక బస్తా రానివ్వద్దు
- జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి




**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 13:-** తెలంగాణ కర్ణాటక బార్డర్ అయినటువంటి చెక్పోస్టును వికారాబాద్ జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు బుధవారం తాండూరు మండల పరిధిలోని కొత్తలాపూర్ గ్రామంలో అంతర్రాష్ట్ర చెక్పోస్ట్ ను డీఎస్పీ బాలకృష్ణారెడ్డి తనిఖీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోకి సరిహద్దు కర్ణాటక రాష్ట్రం నుంచి వరి ధాన్యం అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చెక్ పోస్టు మీదుగా ఒక్క బస్తా కూడా ధాన్యం రవాణా జరగకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఎప్పటి కవప్పు ప్రతి వాహనాలను పరిశీలించాలన్నారు. రైతులకు సంబంధించి పత్రాలు పరిశలించాలన్నారు. ఎలాంటి అనుమతులు లేకుంటే వాహనాలను సీజ్ చె యాలన్నారు. ఎవరైనా అక్రమంగా రవాణాకు పాల్పడే, ఎవరైనా సహకరిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు వచ్చే బక్రీద్ సందర్భంగా పశువుల రవాణా జరగకుండా కూడా తనిఖీలు చేపట్టాలన్నారు. రాత్రి వేళల్లో కూడా తనిఖీలు చేపట్టాలన్నారు. ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ వై. నగేష్, కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి, పోలీసు సిబ్బంది ఉన్నారు.



## కీసర మండల ఎంఇఓగా జమదగ్ని నియామకం

### ◆ఉద్యోగ విరమణ చేసిన శశిధర్ స్థానంలో నూతనంగా బాధ్యతలు

**కీసర,మేజర్ న్యూస్ (మే,14):** కీసర మండల విద్యాశాఖ అధికారి (ఎంఇఓ)గా రాంపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ జమదగ్ని నియమితులయ్యారు. పదవీవిరమణ చేసిన శశిధర్ స్థానంలో ఆయనను నియమిస్తూ పాఠశాల విద్యా డైరెక్టర్ ఈ.వీ నరసింహా రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు.జమదగ్ని విద్యారంగంలో అనుభవజ్ఞులుగా పేరు పొందారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం కృషి చేస్తారని మండల ఉపాధ్యాయ సంఘం నేతలు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా పిఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు చీర యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఈగ శ్రీనివాస్ ఎంఈవో జమదగ్ని కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ భూములపై చోటామోటా నాయకుల కన్ను...

- ◆ఆగని అసైన్డ్ భూముల కబ్జాలు
- ◆దళితుల దేవుళ్ళు,బొందల గడ్డకు వెళ్లే దాతులను సైతం వదలడం లేదు
- ◆ కబ్జాలను అడ్డుకునే వారు లేరా..?



**పూడుర్, మేజర్ న్యూస్ (మే 14):** ప్రభుత్వ అసైన్డ్ భూమిని ఆక్రమిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆరోపించారు.మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ సర్వే నంబర్ 1లో గల ప్రభుత్వ భూమిని గ్రామ పెద్ద వీరారెడ్డి కబ్జా చేస్తున్నట్లు తెలిపారు.పూడుర్ మండలం అనగానే మనకు గుర్తుకు వచ్చేది భూ కబ్జాలు సెటిల్మెంట్లు భూదందాలు అని, నాయకులు ఫోకస్ మొత్తం భూ కబ్జాలపైనే అనట్లుగా వినికిడి. తెలంగాణ రాష్ట్రంలో భూమి పేదోడికి కాకుండా పోతుందని పలువురు ఆరోపిస్తున్నారు. పేద ప్రజలు రైతులు తమ భూములను కోల్పోయి నిరుపేదలకు మారుతున్నారు. పెద్ద ఎత్తున భూములన్ని బడా బాబుల చేతిలోకి వెళ్ళిపోతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. హద్దులు ఒక దగ్గర ఉంటే మరో దగ్గర కంచ వేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఏలాగైనా ప్రభుత్వ భూమిని ఆక్రమించాలని ఆలోచనతో భూకబ్జాలకు పాల్పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సర్వే నంబరు1లో అసైన్డ్ ల్యాండ్ మా పూర్వీకుల నుండి మాకు వస్తుందని తెలిపారు.అధికారులు తగిన చర్యలు తీసుకోని పేదలకు న్యాయం చేయాలని కోరారు.భూ వివాదంలో గతంలో రెవెన్యూ అధికారులు అద్దుల స్పష్టంగా చెప్పింది.ఆయన తన పట్ట భూమికి ఆనుకొని ఉన్నందున భూమిని అక్రమంగా కబ్జా చేస్తున్నారని తెలిపారు. పేదల భూములు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.



## చీర్యాల ప్రభుత్వ పాఠశాలలో యువకుడి ఆత్మహత్య...



**కీసర,మేజర్ న్యూస్ (మే,14):** కీసర మండలంలోని చీర్యాల ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఉదయం యువకుడి ఆత్మహత్య ఘటన కలకలం రేపింది. ఫ్యాన్కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన యువకుడిని బర్లపాటి వర్ధన్ (17)గా పోలీసులు గుర్తించారు.స్థానికంగా క్రికెట్ ఆడుతున్న చిన్నారులు బాల్ తరగతి గదిలోకి వెళ్లిన సందర్భంలో ఫ్యాన్కు వేలాడుతున్న మృతదేహాన్ని గుర్తించి సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కీసర పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.కేసు గురించి వివరాలు వెల్లడించిన కీసర సీఐ కస్పరాజు శ్రీనివాస్ మాట్లాడుతూ %-% వర్ధన్ గత ఏడాది 9వ తరగతిని మధ్యలోనే మానేశాడని, ఈ ఏడాది ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి పరీక్షలు రాశాడని తెలిపారు. ప్రస్తుతం చిర్యాల్లో ప్రైవేటు విద్యుత్ ఉద్యోగిగా కరెంట్ బిల్లులు వేయడమే వృత్తిగా కొనసాగుతున్నాడన్నారు. మూడు రోజులుగా ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్న తరుణంలో ఈ విషాదకర సంఘటన జరిగిందని చెప్పారు.ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియరాలేదని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించామని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

# నాదర్‌గుల్ డి పి ఎస్ నూటికి నూరు శాతం విజయ్ కేతనం ఎగరేసింది

▶▶ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాదర్గుల్ విద్యార్థుల ఫలితాల ప్రభంజనం ▶▶ డి పి ఎస్ సంస్థ యజమాన్యంతో పాటు నాదర్గుల్ విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్




బాలాపూర్ మేజర్ న్యూస్(మే 14): ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నాదర్గుల్ నిన్న విడుదలైన సి బి ఎస్ ఉత్తమ ఫలితాలు,12వ తరగతి పరీక్ష ఫలితాలలో ఢి పి ఎస్ పాఠశాల తన సత్తా చాటుకుంది. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామం పరిధిలోనున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సి బి ఎస్ 10వ తరగతి, 12వ తరగతిలో కూడ ఉత్తమ ఫలితాలు నూటికి నూరు శాతం విజయ్ కేతనం ఎగరవేసిందని చెప్పటానికి తనకు తానే సాటి అని స్కూల్ ప్రిన్సిపాల్ అనుపమ సక్సెనా తమ మాటల్లో కొనియాడుతూ వ్యక్తం చేశారు. విద్యార్థుల అవిశ్రాంత కృషి ఉపాధ్యాయుల నిరంతర అండదండలు విద్యార్థులను ఉన్నత శిఖరాలలో నిలబెట్టాయి స్కూల్ యజమాన్యం కొమరయ్య అన్నారు. 2024 -25 10వ తరగతి ఫలితాల్లో 99.2 శాతం మార్కులతో షారోన్ సమన్విత మొదటి స్థానంలో నిలవగా 98.8 శాతం మార్కులతో అన్సిక చతుర్వేది,98.6 శాతం మార్కులతో అక్షరా పాము, శ్రీపాద నీలమాధవ్, శశాంక్ సింగల్ తృతీయ స్థానంలో నిలిచారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మొత్తం 238 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కాగా 100 శాతం ఉత్తీర్ణతను సాధించారు. మా స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గర్వించదగ్గ ఫలితాలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారని కళాశాల యాజమాన్యం అన్నారు. గణితంలో ఒకటే సామాన్య శాస్త్రంలో రెండు ఆంగ్లంలో ఐదు సంస్కృతంలో రెండు కంప్యూటర్లో 24 చొప్పున 100 శాతం మార్కులు సాధించి విజయకేతనం ఎగరవేశారు. 90 శాతం మార్కులకు పైన 83 మంది 80 శాతం పైన 158 మంది 70 శాతం పైన 205 మంది 60 శాతం పైన 235 మంది నిలిచారనీ ప్రిన్సిపాల్ అనుపమ సక్సేన తెలిపారు.

★ద్వితీయ సంవత్సరం ఫలితాలు

సెకండ్ ఇంటర్ ఫలితాలు కూడ అంతే ఆసక్తికరంగా మారాయి మొత్తం ఈ పరీక్షలకు 32 మంది హాజరు కాగా 100 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణం. 80 శాతం పైన 9 మంది 70 శాతం పైన 18 మంది విజయం సాధించి ఎప్పట్లాగే ప్రచారంలో నిలిచింది డి పి ఎస్ నాదర్గుల్ అని కొనియాడారు. ఇంటర్ ఫలితాలు ఇదే మొదటి సంవత్సరం కావడం గమనార్హం సైన్స్ విభాగంలో 89.2 శాతం మార్కులతో పట్టాపు సాయిఅక్షయ మొదటి స్థానంలో 88.2 మార్కులతో అనుభవ్ ఆనంద్ ద్వితీయ స్థానంలో కొట్టం రీత్విక్ రెడ్డి తృతీయ స్థానంలోనూ నిలిచారు. కామర్స్ విభాగంలో 82 మార్కులతో శ్రేయ రాజుషైనీ మొదటి స్థానంలో 75.4 మార్కులతో కకుమాని కీర్తన ద్వితీయ స్థానంలో 74 శాతం మార్కులతో యారం మహేంద్ర రెడ్డి తృతీయ స్థానంలో నిలిచారని చెప్పడానికి ఎంతగానో ఆనందంగా ఉందని పాఠశాల ప్రధానాచార్యులు అనుపమ సక్సేనా తన మాటల్లో ఆనందం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు తమ హార్దిక శుభాకాంక్షలు తెలిపి వారి బంగారు భవిష్యత్తుకు ఇదొక పునాది అని పేర్కొన్నారు.




## నూతన దేవాలయ ప్రారంభోత్సవానికి సబితాఇంద్రారెడ్డికి ఆహ్వానం



కందుకూరు, మేజర్‌న్యూస్( మే 14): కందుకూరు మండలం పులిమామిడిలో ఈనెల 16 నుండి ప్రారంభమయ్యే బొడ్రాయి( నాభిశిల), రేణుక ఎల్లమ్మ, శివరామాంజనేయ ఆలయాలు, నవగ్రహ,ధ్వజస్థంభ పునఃప్రతిష్టామహోత్సవం కార్యక్రామానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి బుధవారం ఆమె నివాసంలో ఆహ్వాన పత్రికను అందించారు. కార్యక్రమంలో పాండు గౌడ్, దామోదర్ గౌడ్, శ్రీనివాస్, మల్లయ్య, వెంకట్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

## అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించిన కేంద్ర బృందం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 14): అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం కేంద్ర బృందం పరిశీలించారు.కందుకూరు మండలం జైత్వారాం గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి వాటి పనితీరును పరిశలించారు. ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో నమోదు అయిన 5 సంవత్సనాల పిల్లల ఎత్తులు, బరవులు, అందులోని మౌళిక వసతులైన విద్యుత్, త్రాగునీరు. శౌచలయాలు, పరిశీలించారు. ఆరోగ్య లక్ష్మి పథకం వివరాలు, ఫ్రీ స్కూల్ సిలబస్, ఇంటింటి అంగన్‌వాడీ రిజస్టర్లను పరిశీలించారు.గర్భిణీ బాలింతలు అంగన్‌వాడీ ద్వారా అందతున్న సేవల వివరాలను మహేశ్వరం సీడీపీవో శాంతి శ్రీ వివరించారు. ఏప్రిల్ 8 2025 నుండి ఏప్రిల్ 22 వరకు పోషన్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఐసీడీసీ ప్రాజెక్ట్ జిల్లాలోని మహేశ్వరంలో 25,493 కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పోషణ పట్ల అవగాహన,చైతన్యం కలిగించినట్లు సీడీపీవో వివరించారు. కార్యక్రమంలో పరితంజైలం, దాద్రా నగర్ హవేలి, డయ్యూ డామన్ పోషన్ అభియాన్, కొండ రామకృష్ణ,సూపర్‌వైజర్లు ఇందిర, సువర్ణ,విద్యావతి, అంగ న్వాడీ టీచర్లు సుమతి,అనిత, సంతోష పాల్గొన్నారు.

# అంగన్ వాడీ సెంటర్లను పరిశీలించిన కేంద్ర బృందం



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే 14): మహేశ్వరం మండలంలోని దుబ్బచర్ల సూభాన్‌పూర్ కందుకూరు మండలంలోని జైత్వారం గ్రామాలోని అంగన్ వాడి సెంటర్లను బుధవారం సిడిపివో శాంతిశ్రీ ఆధ్వర్యంలో కేంద్రం ప్రభుత్వం జాయింట్ సెక్రటరీ డా ప్రీతం,రాష్ట్ర మహిళ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీఅనిత రామచంద్రన్‌లతో కలసి పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడి కేంద్రంలో 5 సంవత్సరాల పిల్లల ఎత్తులను ,బరువులను, మౌళిక వసతులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య లక్ష్మి పథక ం వివరాలు, ఫ్రి స్కూల్ సిలబస్ అంగన్‌వాడి రిజిష్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలోని ప్రజలందరికి పోషణ మీద అవగాహన కలిగించే విధంగా గత నెల 20వ తేదిన ఆల్ ఇండియా రెడియో లైవ్ కార్యక్రమంలో పాల్గొనట్లు బృందానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియిన్ దాద్రానగర్ హవేలి ,డయ్యూడామన్ కుమారీ పరిత జైలం, ద్రాదానగర్ హవేలి డయ్యూడామన్ కొండా రామకృష్ణ, సూపర్ వేజర్లు ఇందిర, సువర్ణ,విద్యావతి,అంగన్‌వాడి టిచర్ల సుమతీ, అనిత, సంతోష, గర్భిణీ స్త్రీలు,బాలితలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే ప్రతిష్టాత్మక ఆర్మీ స్పోర్ట్స్ ఇనిస్టిట్యూట్‌కు ఎంపికైన నార్సింగి క్రీడాకారులు

### క్రీడాకారులను అభినందించిన తల్లిదండ్రులు, కోచ్‌లు

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 14): పూణెలో జరిగిన ఆర్మీ గర్ల్స్ అండ్ బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీ ర్యాలీలో ప్రతిష్టాత్మక ఆర్మీ స్పోర్ట్స్ ఇనిస్టిట్యూట్‌లో నార్సింగి ఫ్రెండ్స్ అండ్ ఆర్చర్స్ అకాడమీకి చెందిన కే.పూర్ణచంద్ బాయ్స్ స్పోర్ట్స్ కంపెనీలో మేడిచెర్మె సహస్ర స్పోర్ట్స్ కంపెనీ ఆర్చరీ విభాగంలో అర్హత సాధించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి పోటీ పడిన ఈఓకే అకాడమీ నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపిక కావడం విశేషం. గుంటూరులో జరిగిన ఎన్టీపీసీ అండర్ 10 జాతీయ ఆర్చరీ ఛాంపియన్ షిప్ పోటీల్లో నార్సింగికి చెందిన విహాన్ రాజ్ కుందేళ్ల అండర్ 10 బాలుర రికార్వ్ బో విభాగంలో భారత ర్యాంకింగ్ విభాగంలో 1 స్వర్ణ పతకం, ఒలింపిక్ రౌండ్‌లో రజత పతకం గెల్చుకున్నాడు. ఈ సందర్భంగా నార్సింగి ప్రవళిక కిరణ్ కుమార్ సన్మానించారు. ఈ సందర్భంగా కోచ్ బండి స్వామి, తల్లిదండ్రులు పలువురు అభినందించారు.

ఆర్చరీ గ్రౌండ్ అభివృద్ధికి చొరవ – మాజీ కౌన్సిలర్ లక్ష్మి ప్రవళిక కిరణ్




స్థానికంగా ఆర్చరీ పార్కును అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని స్థానిక మాజీ కౌన్సిలర్ లక్ష్మి ప్రవళిక కిరణ్ అన్నారు. రాబోయే రోజుల్లో ఈ పార్కును పర్మినెంట్‌గా ప్రభుత్వం నుంచి స్థానిక ఎమ్మెల్యే పెద్దల ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి ఈ పార్కును పర్మినెంట్‌గా ఆర్చరీ గ్రౌండ్ అకాడమీ చేయానికి పూర్తి సహకారం ఉంటుందని లక్ష్మి ప్రవళిక కిరణ్ వివరించారు.

## ఏకరూప దుస్తువులో నాణ్యత పాటించాలి

–ఐకేపీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ స్వర్ణలత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 14) ః ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పంపిణీ చేసే ఏకరూప దుస్తువులో నాణ్యత పాటించాలని ఐకేపీ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ స్వర్ణలత అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తువులు కుట్టించి పంపిణీ చేసే బాధ్యతను ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అప్పగించింది. చేవెళ్ల మండలంలోని పామెన, ఊరెళ్ల గ్రామాల్లో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని బుధవారం ఆమె పరిశీలించారు. చేవెళ్ల మండల పరిధిలోని 79ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 4061మంది విద్యార్థులకు దుస్తువులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అందులో బాలికలు 2291, బాలుర 1770మంది ఉన్నట్లు తెలిపారు. ఒక్కో జత దుస్తువులు కుట్టడానికి ప్రభుత్వం రూ.75 చొప్పున చెల్లిస్తుందన్నారు. ఆమెతో పాటు చేవెళ్ల ఏపీఎం శోభరాణి, సిబ్బంది షబ్బీర్, ప్రభాకర్, సాగర్, నర్సింలు తదితరులు ఉన్నారు.

## కరాటే లో సత్తా చాటిన నవాబ్ పేట్ మండల

# పులుమామిడి గ్రామనికి చెందిన స్పర్షిత

◆ మలేషియాలో ప్రతిభ కనబర్చిన స్పర్షిత ను అభినందిస్తున్న మండల ప్రజలు

◆ మాస్టర్ మహేష్ ,మాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ



**వికారాబాద్, మేజర్ న్యూస్ (మే14):** మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ ఒకినావా గోజు ర్యైపా సిటీ 21 ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 లో వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం పులుమామిడి గ్రామనికి చెందిన స్పర్షిత కటా లో గోల్డ్ మెడల్ ,కుమిటీలో సిల్వర్ మెడల్ సాధించింది. గత 3,4 సంవత్సరాల నుండి చిట్టిగిద్ద గ్రామానికి చెందిన మాస్టర్ మహేష్ మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా కరాటే లో శిక్షణ ఇస్తున్నాడు. ముఖ్యంగా అమ్మాయిలు సమాజంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎదుర్కొనుటకు కచ్చితంగా కారటె నేర్చుకోవాలని శిక్షణ ఇస్తున్నాడు. ఇందులో భాగంగా గతంలో కూడా నవబ్ పేట్ మండలానికి చాలా మెడల్స్ తెప్పించాడు. అదేవిధంగా ఇప్పుడు కూడా పులిమామిడి గ్రామానికి చెందిన స్పర్షిత మలేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ లో గోల్డ్ మెడల్ తో పాటు సిల్వర్ మెడల్ కూడా సాధించడం జరిగింది. స్పర్షిత మాస్టర్ మహేష్ మరియు మాస్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాస్టర్ మహేష్ మాట్లాడుతూ స్పర్షితను స్ఫూర్తిగా తీసుకొని తల్లిదండ్రులు వారి పిల్లలకి శిక్షణ శిక్షణ ఇప్పించాలని వారిని వారు కాపాడుకోవడానికి కరాటే ఉపయోగపడుతుందని , అమ్మాయిల ఆత్మరక్షణ కొరకు శిక్షణ ఇస్తానని ఈ సందర్భంగా మాస్టర్ మహేష్ చెప్పడం జరిగింది.



## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

◆మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 14)** సీఎం రిలీఫ్ ఫండ్ పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామాలకు చెందిన సార సుగుణమ్మకి రూ.24 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... పేదల వైద్యం కోసం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హతగల ప్రతి కుటుంబానికి వైద్యం నిమిత్తం సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు శర్ఫుద్దీన్, నాయకులు సోమలింగం, చంద్రయ్య, బీమ్



లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

◆నూతన వదువరులను ఆశీర్వాదించిన పట్నం

**తాండూరు మేజర్ న్యూస్(మే 14)** తాండూరు పట్టణంలోని వివిధ పంక్షన్ హాల్స్ లల్లో బుధవారం నాడు జరిగిన వివిధ వివాహ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు నేతలు,తదితరులతో కలిసి ఆయన పాల్గొని నూతన వదువరులను ఆశీర్వాదించారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఆయన శుభకార్యల్లో పాల్గొని బిజీబిజీగా గడిపారు ఆయన వెంట పలువురు నేతలు, తదితరులు ఉన్నారు.



## మందుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలి

◆ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వై. వెంకట రమణ



**వికారాబాద్ మేజర్ న్యూస్ (మే 14 ):** జిల్లా పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, తాండూరు మరియు వికారాబాద్ లోని జిల్లా ఆస్పత్రుల లో మందుల కొరత రాకుండా వారి ఇండెంట్ ప్రకారం, అవసరం మేరకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా మందులు సరఫరా చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణంలోని నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిలోని సెంట్రల్ డ్రగ్ స్టోర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మందుల నిలువ మరియు పంపిణీని ఎప్పటికప్పుడు రిజిస్టర్ లలో మరియు ఆన్ లైన్ లో నమోదు చేయాలని సూచించారు. అనంతరం రామాయ్య గూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని శివరాం నగర్ లో జరుగుచున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సందర్శించి చిన్నారులు ఎవరు కూడా తప్పిపోకుండా ప్రతి ఒక్కరికి వ్యాక్సినేషన్ అయ్యే విధంగా జాగ్రత్త వహించాలని, వాక్సినేషన్ అనంతరం తల్లిదండ్రులకు జాగ్రత్తలు మరియు తదుపరి వాక్సినేషన్ తేధిని సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో వి. శ్రీనివాసులు పాల్గొన్నారు.

## యంనంపేట్ కు చెందిన సగ్గు సుజాత శాస్త్రచికిత్సకు రెండు లక్షల ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



ఎల్ ఓ సి పత్రం అందిస్తున్న మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(మే 14) :** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని యంనంపేట్ కు చెందిన సగ్గు వెంకటేష్ భార్య సగ్గు సుజాత శాస్త్రచికిత్స నిమిత్తం రెండు లక్షల ఎల్.ఓ.సి పత్రాన్ని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా బుధవారం అందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ మెరుగైన వైద్య సేవలకు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మిసాల రాజేష్ కుమార్, సీనియర్ నాయకులు నర్రి కాశయ్య కురుమ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల స్థలాల దరఖాస్తులు పరిశీలన....

◆దోమ మండల ఎంపీడీవో గ్యామ

**దోమ, మేజర్ న్యూస్ (మే 14):** దోమ మండల పరిధిలోని రాకొండ, బ్రాహ్మణపల్లి పెద్ద తండా,తిమ్మాయిపల్లి, ఊట్టు పల్లి, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను దోమ మండల ఎంపీడీఓ పరిశీలించి లబ్ధిదారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ఎంపీడీవో పి.గ్యామా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, విజయ్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పలువివాహా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన సమాజ సేవకులు భాస్కర్ గౌడ్....



**దోమ, మేజర్ న్యూస్ (మే 14):** దోమ మండల పరిధిలో ని అయినపూర్ గ్రామానికి చెందిన బోయిని ఆనంద్, సింధుజా వివాహ వేడుకల్లో పాల్గోని వధూవరులను భాస్కర్ గౌడ్ ఆశీర్వదించారు. అలాగేజోగు అంజిలయ్య కుమార్తె వివాహం లో పాలుగోని నూతన వరులను భాస్కర్ గౌడ్ ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో రవి కుమార్ గౌడ్, నల్ల సాయిలు, బోయిని రఘు, మారేడుపల్లి సాయిలు, గొల్ల మైబు, ఏర్పుల శ్రీను, స్వరన్ సింగ్, గుడ్ల రాములు,మేకల భీమయ్య శ్రీను, ఎర్ర శ్రీను, చాకలి వెంకట్, జోగు ఎల్లప్ప, జోగు వెంకటయ్య, జోగు శేషి, జోగు అంజిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 14) : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని కమ్మెట ఎక్స్ రోడ్డులో ఆదిగురువు శ్రీదక్షిణామూర్తి నూతన మందిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఆధ్యాత్మికచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ప్రముఖ సాహితివేత్త భాస్కరయోగి, పాండురంగంగౌడ్, సేవాసమాఖ్య జాతీయ అధ్యక్షులు దయానందం నాగుల వెంకటేశం, మద్దుల వెంకట్‌రెడ్డి, శంకర్, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## ఈదురుగాలులతో భారీ వర్షం

### –పిడుగుపాటుకు రెండు ఎద్దులు మృతి





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 14) : చేవెళ్ల పరిసర ప్రాంతాల్లో బుదవారం సాయంత్రం ఉరుముల మెరుపులతో కూడిన భారీ వర్షం పడింది. ఉదయం నుంచి తీవ్రమైన ఎండ, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి కాగా సాయంత్రానికి వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. పామెన గ్రామంలో పిడుగు పడి సదానందం రైతుకు చెందిన రెండు ఎద్దులు మృతి చెందాయి. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని పామెనలో విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో పాటు పలు చోట్ల చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

## కొత్వాల్ గూడ రోడ్డు బాగోలేక యువకుడు మృతి



శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 14) : మే 3న చేవెళ్ల నరేందర్, చెరకుల అజయ్ ని బైక్ పై తీసుకోని కొత్వల్గుడా నుండి శంషాబాద్ బయలుదేరాడు కొత్వల్గుడా రోడ్ పాడవడం వల్ల బైక్ స్లిప్ అయ్ పక్కన ఉన్న స్థంబానీ డికోటారు. వెంటనే స్థానికులు శంషాబాద్ హాస్పిటల్ కి టార్లించారు. 2 రోజుల తరువాత అజయ్ కి సీరియస్గా ఉండడం తో కొండాపూర్ కిమ్స్ హాస్పిటల్ కి తరలించారు. 10రోజుల పాటు చికిత్స పొందుతు నిన్న నైట్ మరణించాడు. తల్లీ తండ్రులు చేర్కుల అంజయ్య, సరిత లు కన్నీరు మునిరు అయ్యారు. ఉన్న ఒక్క కొడుకుని రోడ్ పొట్టన పెటకుంది అని రోదిస్తున్నారు. మున్సిపల్ ఆఫీస్ లో అన్ని సార్లు ఫిర్యాదు చేసిన పాటించుకోలేదు నిధులు విడుదల అయినా రోడ్ పనులు జరగడం లేదు ముదిరాజ్ సంగం అధ్యక్షులు గంధం రవీందర్ ముది రాజ్ 5000 రూపాయలు, మరియు శంషాబాద్ మున్సిపల్ యూత్ కాం గ్రెస్ ఉప్పధ్యక్షులు వెంకటాపురం పూర్ణ చంద్ర ముదిరాజ్ 5000 రూపా యలు, ఆర్థిక సహాయం ఆంధ చేసారు, పూర్ణ చంద్ర మాట్లా డుతూ... వెంటనే రోడ్ పనులు ప్రారంపించాలి మళ్ళీ ఇలాంటి హాని ఇంకొరికి కావొద్దని అన్నారు. ఇందులో మాజీ ఉప్ప సర్పంచ్ పత్తి నర్సింగ్ రావు చేవెళ్ల రాజేష్, సందీప్, రోహిత్ చారి జఫ్ఫార్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి కామరాతీ దేవిల ప్రత్యేక పూజలో శ్రీరాములు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 14): కందుకూరు మండలం కొలన్‌గూడలో శ్రీశ్రీశ్రీ బీరప్పస్వామి కామారాతి దేవి కళ్యాణంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ పార్టీ ఇంచార్జీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, హిందూ సాంప్రదాయాలను కార్యక్రమాలు ప్రజల ఐక్యత, సంస్కృతును పెంపొందుతాయని అన్నారు. కార్యక్రమంలో పెద్ద కురుమ బండ శ్రీనివాస్, శెల్వోజీ రాసూరి కిరణ్, బండ వేణు, గొరికల బీరప్ప, గౌర శ్రీశైలం, కర్రె యాదయ్య, శ్రీశైలం, వేణు, కుమార్,శ్రీకాంత్, శ్రీనివాస్, యాదయ్య, జగన్, గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్,ఏకుల మల్లేష్, తొంట కుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మైనింగ్‌లపై చర్యలు తీసుకోవాలి

### ★ఆర్డీవోకు వినతిపత్రం అందించిన ప్రభాకర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 14): ప్రభుత్వ ఆదాయానికి గండి గొడుతున్న అక్రమ మైనింగ్‌లపై చర్యలు తీసుకోవాలని ఆడ్డీవో జగదీశ్వర్‌రె డ్డికి గ్రామ యువకుడు ప్రభాకర్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి పెద్ద ఆదాయ వనరు మైనింగ్ అని, కొంద మంది ప్రైవేట్ వ్యక్తులు కోట్ల విలువ చేసే ఖనిజ వనరులను తప్పుకుంటూ ప్రభుత్వానికి గండి కొడుతున్నారని అన్నారు. కందుకూరు మండలం కటికపల్లిలో ఉన్న ఆర్టిఫిషియల్ సాండ్,గోల్డ్ ర్యాక్ మైనింగ్‌లపై ఫెనాల్టీ పడిందని తెలిపారు. ఇంకా వెలుగు చూడని అక్రమ మైనింగ్‌ల చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ మైనింగ్‌లను అరికట్టి ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచాలని ఆయన కోరారు.

## పేకాట స్థావరాలపై దాడులు

### –8మందిపై కేసులు, 8సెల్‌ఫోన్లు, కారు స్వాదీనం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 14) : పేకాట రాయుళ్ల స్థావరాలపై రాజేంద్రనగర్ ఎస్‌వోటి పోలీసులు దాడులు నిర్వహించారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవునిఎర్రవల్లి రెవెన్యూపరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం రాత్రి పేకాట ఆడుతున్న 8మందిని ఎస్‌వోటి పోలీసులు రాజేంద్రనగర్ సీఐ అంజయ్య, ఎస్సైలు రవికుమార్, రాజశేఖర్‌రెడ్డిలు దాడులు చేపట్టి వారిని పట్టుకున్నారు. వారి నుంచి రూ. 2లక్షల41వేలపై చిలుకు చేతులు మారినట్లు పోలీసులు గుర్తించారు. పట్టుబడిన వారి నుంచి 8సెల్‌ఫోన్లు, ఒక కారు స్వాదీనం చేసుకున్నారు. పేకాటలో పట్టుబడిన వారిని ఎస్‌వోటి పోలీసులు చేవెళ్ల పోలీసులకు అప్పగించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దేశ వ్యాప్తగా సార్వతిక సమ్మెను జయప్రదం చేయాలి

### ★ సిఐటియు మండల కమిటీ తోపాటు జిహెచ్ఎంసి కార్మికులు



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 14): ఈనెల 20వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వతిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు బాలాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ వద్ద జిహెచ్ఎంసి కార్మికులు పోస్టర్ ఆవిష్కరించారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల సిఐటియు అధ్యక్షులు దాసరి బాబు బాలాపూర్ మండల సిఐటియు అధ్యక్షులు సిహెచ్ యాదగిరి చారి, సిఐటియు సీనియర్ నాయకులు ధనుంజయ, బీసీ డబ్ల్యూ సంఘం అధ్యక్షులు వెంకయ్య, బీసీ డబ్ల్యూ నాయకులు నరసింహ, మల్లికార్జున్, జిహెచ్ఎంసి సూపర్వైజర్ బాలకృష్ణ, రంజిత్, జీవన్, మహేందర్, జిహెచ్ఎంసి కార్మికులు యాదయ్య, నరసింహ, తులసయ్య, ప్రభాకర్, శ్రీకాంత్, సత్తయ్య, శ్రీధర్, సత్తయ్య, శ్రీధర్, నరసింహ, బి. రవి, నరసింహ, బుచెమ్మ, అరుణ, ఆశా కార్యకర్తలు పలువురు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయ అభివృద్ధికి రూ.లక్షల విరాళం

### – ఆలయ కమిటీ సభ్యులకు అందించిన మాజీ ఎంపీటీసీ నాగేష్ యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 14): ప్రార్థనా మందిరాలను అభివృద్ధి చేసేందుకు తమ వంతుగా చొరవ చూపుతామని మాజీ ఎంపీటీసీ నాగేష్ యాదవ్ అన్నారు. బుధవారం గౌలిదొడ్డి గ్రామం కేశవనగర్ కాలనీ ఎల్లమ్మ దేవాలయం కమిటీ సభ్యులకు రూ. లక్ష డొనేషన్ ను మాజీ ఎంపీటీసీ నాగేష్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు మరింత కృషి చేయడం జరుగుతుందని వివరించారు. ఈ మేరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఆలయంలో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## మంత్రి సుధీర్ బాబును సన్మానించిన షేక్ జహంగీర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 14):మహేశ్వరం నియోజకవర్గం, కందుకూరు మండలంలో ఏర్పాటు అవుతున్న ఫీచర్ సిటీ పనులను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును శాలువాతో ఘనంగా సంబంధించిన జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, పార్టీ కార్యకర్తలు.

## పీర్జాదిగూడ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా

# ఎన్.ఎన్.కె.దుర్గా..



రాష్ట్రమహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా నియామక పత్రం అందుకుంటున్న దుర్గ

**మేడిపల్లి మేజర్ న్యూస్ మే 14**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్.ఎన్.కె దుర్గా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎమ్.సునీతరావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలు రాజనాల లక్ష్మీ ల చేతుల మీదుగా నియమాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా దుర్గా మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం పీర్జాదిగూడ నగర పాలక మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలను అప్పగించారని సంతోషం వ్యక్తం చేశారు. మహిళా సమస్యలపై నిరంతరం పోరాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగ కృషి చేస్తానని అన్నారు. ఈ పదవి కోసం సహకరించిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి,జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, కో-అప్షన్ సభ్యులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలకు దుర్గా కృతజ్ఞతలు తెలిపారు.

## చిట్టెపు ప్రకాష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన -ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



పెద్దేముల్లో చిట్టెపు ప్రకాశ్రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (మే 14):**

పెద్దేముల్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు చిట్టెపు ప్రకాశ్రెడ్డి తల్లి చిట్టెపు లక్ష్మమ్మ, మరియు కుర్వ నర్సయ్యలు అనారోగ్యంతో మృతి చెందడంతో బుదవారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వారి కుంటుబాలనుపరామర్శించాడు. అండగా ఉంటాం, అధైర్య పడవద్దని తెలియచేశారు. చిట్టెపు ప్రకాష్ డ్డి కుమారులైన చిట్టెపు రాఘవేందర్ రెడ్డి, చిట్టెపు శ్రీకాంత్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి అదధైర్యపడవద్దని తప్పకుండా అండగా ఉంటామన్నారు.. తన ప్రగాడ సానుభూతిని తెల్పి చిట్టెపు లక్ష్మమ్మ ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాధించాలని ఆకాక్షించారు. వారితో పాటు పెద్దేముల్ మాజీ జడ్పీటీసీ సభ్యుడు ధారాసింగ్, తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాల్రెడ్డి, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, కోటపల్లి వ్యవ సాయ మార్కెట్ మాజీ చైర్మన్ బుజ్జమ్మ, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ . జితేందర్రెడ్డి, నాయకులు రియాజ్, ఆనంద చారీ, షబీర్, గోపాలకృష్ణ, ఆజంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో జరిగిన శుభకార్యల్లో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి

- పలువురితో కలిసి పాల్గొన్న కాంగ్రెస్ నేత
- నూతన వదువరులను ఆశీర్వాదించిన "బుయ్యని దంపతులు"



పెండ్లి వేడుకల్లో పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి దంపతులు.

**తాండూరు మేజర్ న్యూస్(మే 14)**

తాండూరు పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత, మరియు ఆర్బిఓఎల్ ఫ్యాక్టరీ అధినేత ఐన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి దంపతులు తాండూరు టౌన్ లో బుధవారం నాడు జరిగిన వివిధ శుభకార్యల్లో పాల్గొన్నారు. శ్రీనివాస్ రెడ్డి తన సతీమణి ఐన సరళ రెడ్డి తో కలిసి పెండ్లి వేడుకల్లో పాల్గొన్నారు. టౌన్ లోని పలుచోట్ల ఉన్న వివిధ పంక్షన్ హాల్స్ లో జరిగిన వేడుకల్లో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వాదించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీనివాస్ రెడ్డి ఫ్యామిలీ చాలా పెండ్లి వేడుకల్లో పాల్గొన్నారు.వారివెంట కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు, వ్యాపార వేత్తలు,తదితరులు ఉన్నారు

## స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 14):**



వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రథోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి గ్రామానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని రథోత్సవంలో పాల్గొన్నారు. పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ కట్ట సత్యనారాయణ గౌడ్, దేవాలయ చైర్మన్ చింతపంటి సత్తయ్య యాదవ్, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు కందుల నవీన్ కుమార్ ముదిరాజ్, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ తిక్క సందీప్ కుటుంబానికి ఎమ్మెల్యే మల్లారెడ్డి పరామర్శ, ఆర్థిక సాయం



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 14):**

మావోయిస్టులు అమర్చిన మందు పాతర పేలి వీరమరణం పొందిన ఘట్‌కేసర్ మున్సిపాలిటీకి చెందిన తిక్క సందీప్ కుటుంబాన్ని మేడ్చల్ శాసనసభ్యులు చామకూర పరామర్శించారు. బుధవారం అంబేద్కర్ నగర్ గల లోని సందీప్ నివాసానికి వెళ్లిన మల్లారెడ్డి ఆ కుటుంబానికి రూ.3 లక్షల ఆర్థిక సాయం చేశారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ మేయర్ జక్కా వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఎఫ్ఎస్ సిఎస్ డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, కొమ్మిడి అనురాధ రాఘవరెడ్డి, మాజీ ఎంపీటీసీ మేకల నర్సింగరావు, నాయకులు నోముల నవీన్ ప్రకాష్, శ్రీనివాస్ రెడ్డి, ఖలీల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు 48 మంది విద్యార్థుల ఎంపిక

- శామీర్ పేట మినీ స్టేడియంలో ఎంపికల పోటీలు
- జనగామలో మే 15 నుంచి రాష్ట్రస్థాయి పోటీలు

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే, 14):**

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన 48 మంది విద్యార్థులు ఈ నెల 15 నుంచి 18 వరకు జనగామలో జరగనున్న రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. శామీర్ పేట మినీ స్టేడియంలో నిర్వహించిన ఎంపికల పోటీల్లో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి 100కు పైగా క్రీడాకారులు పాల్గొన్నారు.ఎంపికల ప్రారంభోత్సవానికి నెట్ బాల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బి. శిరీషా రాణి గౌరవ అతిథిగా హాజరయ్యారు. నెట్ బాల్ సీనియర్ ప్లేయర్ డి. ఓం ప్రకాష్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. మేడ్చల్ కార్యదర్శి ఇ. ప్రకాష్, రంగారెడ్డి కార్యదర్శి ఎం. సంగీతల ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించబడ్డాయి. క్రీడాకారుల ప్రతిభను పరిశీలించి ఉత్తమ అభ్యర్థులను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు.



## తాండూరు ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై

# భారీగా ట్రాఫిక్ జామ్

- గంటకు పైగా ఎక్కడి వాహనాలు అక్కడనే.
- పత్త లేని పోలీస్ లు, ఇతర శాఖ ల అధికారులు
- ప్రభుత్వం పైన, నేతలపైన, శాపనార్థాలు పెట్టిన పలువురు
- తాండూరు లో "గిరగిర"తిరిగే చీఫ్ విప్ ,ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్యేలు ఎక్కడ?

**తాండూరు మేజర్ న్యూస్:(మే 14)**

వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని మహబూబ్ నగర్ జిల్లా వైపు వెళ్లే ఫ్లైఓవర్ బ్రిడ్జి రోడ్ పైన బుధవారం నాడు మధ్యాహ్నం ప్రాంతంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ కావడంతో పరిస్థితి ఘోరంగా మారింది. దాదాపుగా గంటకు పైగా ట్రాఫిక్ జామ్ తో వాహనాల దారులతో పాటు, ప్రయాణికులు, ఇతరులు నానా అవస్థలుపడ్డారు. ఒక్క ట్రాక్టర్ డ్రైవర్ ట్రాలీ ని రోడ్ పైన వదిలి ఇంజన్ మాత్రం తీసుకపోవడంతో అసలు సమస్య మొదలైంది.ట్రాలీ నడి రోడ్ పైన ఉండడంతో కిలో మీటర్ పొడవున ఎక్కడి వాహనాలు అక్కడనే నిలిచి పోయాయి. ఈ ప్రధాన రోడ్ పైన నుండి ప్రతి నిత్యం వందలాది తదితర వాహనాలు,బస్,రాక పోకలు సాగిస్తుంటాయి.తాండూరు నియోజకవర్గం లోని బషీరాబాద్,యాలాల, తాండూరు, మండలాలతో పాటు పరిగి, మహబూబ్ నగర్ వైపు వెళ్లే వాహనాలు ఈ ఫ్లైఓవర్ నుండే వెళ్ళుతుంటాయి.ట్రాఫిక్ జామ్ తో వారి వారి పరిస్థితి అగమ్య గొచరంగా తయారైంది. వాహనాలు ట్రాఫిక్ లో జామ్ ఐన గంట వరకు పోలీస్ లు కూడా







రాకపోవడం తాండూరు పోలీస్ ల దుస్థితి, పాలకుల పాలన ఎలా ఉందొ చెప్పవచ్చు. వాహనాలదారులు చేసేది ఏమి లేక ట్రాక్టర్ ట్రాలీ ని అందరు కలిసి పక్కకు నెట్టేయడంతో పరిస్కారం దొరకింది. ఈ ఫ్లై ఓవర్ పైన తరచుగా ఇలాంటి సంఘటన లు జరుగుతున్నాయి అని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్ పై తరచుగా ప్రభుత్వచీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తో పాటు అన్నీ శాఖ ల అధికారులు. ఇతరులు తిరుగుతున్న, పరిస్కారమార్గం చూపకపోవడం ఏమిటీ అని, గిరి గిర తిరగడానికి వస్తాది... ప్రజలు ఎదురుకుంటున్న సమస్య లు పట్టవా అని పలువురు అంటున్నారు.

# ఆగి ఉన్న డిసిఎంను డీ కొని యువకుడు మృతి

**వికారాబాద్ మేజర్ న్యూస్ (మే 14 ) :**

ఆగి ఉన్న డిసిఎం వాహనాన్ని డీ కొని యువకుడు మృతి చెందిన సంఘటన వికారాబాద్ పట్టణం లో చోటు చేసుకుంది. స్థానిక పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్రేపల్లి గెట్ సమీపం లో మంగళ వారం రోజు డిసిఎం టీఎస్ 34 టి ఏ 8621 గల వాహనం ..బెలోనా కార్ టీఎస్ 34 ం4921 గలది టక్కరించుకున్నాయి. ఈ రోడ్డుప్రమాదంలో డిసిఎం వాహనానికి డ్యామేజ్ kavadam తో రోడ్డుపై ఉంది . అయితే అదే రోజురాత్రి రాత్రి 11:20 గంటలకు వికారాబాద్ నుండి మన్నెగూడ వైపు వెళ్తున్న ఏక్మామిడి గ్రామానికి చెందిన ముదిరాజ్ కార్తీక్ కొత్రేపల్లి గెట్ వద్ద డ్యామేజ్ అయి రోడ్డుపై ఉన్న వాహనాన్ని బులెట్ బండి పై వెళ్తూ బలంగా డీ కొట్టారు. దీంతో కార్తిక్ తలకు బలంగా గాయం కావడం తో అతను అక్కడి కక్కడే మృతి చెందాడు. ఈ మేరకు మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేతున్నట్లు తెలిపారు.



రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన కార్తిక్

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

- తగిన ఏర్పాట్లు చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి
- పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి



రైతులకు ధాన్యం సేకరణలో సూచనలు చేస్తున్న దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,14):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమీక్షించే లక్ష్యంతో బుధవారం పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లాలోని ఉద్దమర్రి, లక్ష్మా పూర్, కేశవరం, జగన్ గూడా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో తగినంత హమాలీలను నియమించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె అధికారులకు సూచించారు. రైతులు వడ్లు తీసుకువచ్చే సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, త్రాగునీటి సదుపాయం కల్పించాలని ఆమె ఆదేశించారు. అలాగే, ధాన్యం కొనుగోలు అయిన వెంటనే ఆ రైతుల వివరాలను ట్యాబ్‌లో (ఆన్‌లైన్) నమోదు చేయాలని ఇన్‌చార్జిలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడుతూ, వారు తీసుకువచ్చే వడ్లలో తడి, తాలు, దుమ్ము లేకుండా శుభ్రంగా తూర్పారబట్టి, ఆరబెట్టి తీసుకురావాలని సూచించారు.తనిఖీలలో భాగంగా వెంకటరమణ రైస్ మిల్‌ను కూడా సందర్శించి, అక్కడి ధాన్యం దిగుమతి రికార్డులను పరిశీలించారు. మిల్లర్‌కు తగిన సూచనలు చేస్తూ, రైతుల నుంచి వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు.

# మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాల ప్రక్రియ ప్రారంభం

- 2025-26 విద్యా సంవత్సరానికి జిల్లా కలెక్టర్ గౌతం చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,14):**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ చేతుల మీదుగా బుధవారం 2025 26 విద్యా సంవత్సరానికి మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లలో ప్రవేశాల పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిణి జి. కాంతమ్మ, రాష్ట్రస్థాయి రెసిడెన్షియల్ లైసన్ కమిటీ సభ్యుడు జితేందర్‌తో పాటు జిల్లాలోని గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ గౌతం పోట్రూ మాట్లాడుతూ, "తెలంగాణ ప్రభుత్వం మైనారిటీలకు ఉచిత విద్యతో పాటు హాస్టల్ వసతి, కాస్మటిక్స్ ఖర్చులను కూడ కల్పిస్తూ విద్యలో నాణ్యతను ముందుంచుతోంది. ఈ అవకాశం మైనార్టీ తల్లిదండ్రులు, విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా పరిధిలోని ఎనిమిది మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు, అలాగే ఇంటర్మీడియట్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సిఇసీ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రక్రియ ప్రారంభమైందని అధికారులు తెలిపారు. అర్హత గల విద్యార్థులు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.



కలెక్టర్ గౌతం తో కలిసి,పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

# ఆర్టీసీలో వైద్య సేవలు.....

**-నేటికీ సాకారమైన కల...**

**-1000 మంది ఉద్యోగులకు మేలు....**

**-అన్ని పరీక్షలు అందుబాటులో....**





**వికారాబాద్, మేజర్ న్యూస్ (మే 14):**

ఏళ్ల తరబడి కళ్ళు కాయలు కాసేలా చూసిన స్వప్నం నేటికీ నెరవేరింది. ఉద్యోగ సంఘాల నాయకుల అవిశ్రాంత కృషి ఉన్నత అధికారుల చొరవతో ఎట్టకేలకు జిల్లాస్థాయి డిస్పెన్సరీ ఆసుపత్రి వైద్య సేవలు ఆర్టీసీలో ఇటీవల అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు వెయ్యి మంది ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులకు అత్యవసర వైద్య సేవలు, వివిధ రకాల పరీక్షలు అందుబాటులోకి వచ్చాయి. ఈ విషయమై జిల్లా వ్యాప్తంగా ఆర్టీసీ ఉద్యోగులలో వారి కుటుంబ సభ్యులలో సర్వత్ర ఆనందం వ్యక్తం అవుతుంది. వికారాబాద్ జిల్లాలో ప్రధానంగా మూడు ఆర్టీసీ డిపోలు ఉన్నాయి. ఇందులో వివిధ విభాగాలలో సుమారుగా విధులు నిర్వహిస్తున్న డ్రైవర్లు కండక్టర్లు మెకానికులు కార్యాలయాల సిబ్బంది ఉద్యోగులు ఇలా పలు రకాల విధులు నిర్వహిస్తున్న 1000 మందికి పైగానే ఉన్నారు. ఆర్టీసీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు గాని వారి కుటుంబ సభ్యులు గాని ఎవరికైనా అత్యవసర వైద్య సేవలు అవసరం పడినట్లయితే వారు హైదరాబాదులోని తార్నాక లో ఉన్న ఆర్టీసీ ప్రధాన ఆసుపత్రికి వెళ్లాల్సిందే.




ఇది ఇలా ఉంటే ప్రతి ఏటా కండక్టర్లు డ్రైవర్లు వైద్య పరీక్షల నిమిత్తం హైదరాబాద్ వెళ్లాల్సిందే. చిన్న పెద్ద ఏ రోగం వచ్చిన హైదరాబాదే దిక్కు అన్న చందంగా ఉండేది. ఇలాంటి తరుణంలో ఆర్టీసీ సంఘం నాయకులు గత 15 సంవత్సరాలుగా అవిశ్రాంతంగా కృషిచేసి వికారాబాద్ జిల్లా కేంద్రంలో డిస్పాన్సరీ ఆసుపత్రి ఏర్పాటుకు ఇటీవల ఉన్నత అధికారుల చొరవతోపాటు వికారాబాద్ డిపో మేనేజర్ అరుణ శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో సుమారుగా తాండూర్ వికారాబాద్ ,పరిగి డిపోలలో వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు కార్మికులు కార్యాలయ సిబ్బంది వారి కుటుంబ సభ్యుల అందరికీ ఈ ఆస్పత్రి ఏర్పాటుతో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. వికారాబాద్ లో డిస్పాన్సరీ ఆసుపత్రిని ఏర్పాటు చేయమని పలుమార్లు ఉద్యోగ సంఘాల నాయకులు వినతి పత్రాలను అందజేసిన ఫలితం లేకుండా పోయింది ఏది ఏమైనా ఎట్టకేలకు వారి కళ ఈనాటికి సాకారమైందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మూడు ఆర్టీసీ డిపోలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులందరూ కూడా ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్యోగ సంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటీవల కాలంలో ఈ ఆసుపత్రిని ప్రారంభించారు. అప్పటినుంచి ఇప్పటివరకు సుమారుగా 550 మందికి పైగా ఆర్టీసీ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు వైద్య సేవలను ఉపయోగించుకున్నారని డాక్టర్ నిషా సింగ్ పేర్కొన్నారు. ఆస్పత్రి ప్రతిరోజు ఉదయం 8:30 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఉచిత మందులు ఉచిత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. బిపి షుగర్ ఈసీజీ థైరాయిడ్ కొలెస్ట్రాల్ తదితర పరీక్షలను నిర్వహించి ఎప్పటికప్పుడు వెంటనే ఆ రిపోర్టులను అందజేయడం జరుగుతుందన్నారు. ఆస్పత్రిలో డాక్టర్ తో పాటు స్టాఫ్ నర్స్ ల్యాబ్ టెక్నీషియన్ కంటి వైద్య నిపుణులు, ఈసీజీ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, ఇతర సిబ్బంది తదితరులు ఉన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో బస్టాండ్ సమీపంలో ఈ ఆస్పత్రి ఏర్పాటు కావడం చాలా సంతోషంగా ఉందని పలువురు ఉద్యోగులతో పాటు ఆర్టీసీ కంట్రోలర్ సుదర్శన్ తో పాటు మజ్దూర్ యూనియన్ నాయకులు గోపాల్ ఆనందం వ్యక్తం చేశారు.





# తాండూరులో జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొన్నా ఎమ్మెల్యే

## నూతన వదువరులను ఆశీర్వాదించిన బుయ్యని.

**తాండూరు మేజర్ న్యూస్(మే 14)**

తాండూరు పట్టణంలోని పలుచోట్ల బుధవారం నాడు జరిగిన పెండ్లి వేడుకల్లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. పలువురు నేతలు,తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు.టౌన్ లోని వినాయక ఫంక్షన్ హాల్, జీపీఆర్,మేజీ స్టిక్,ఆర్య వైశ్య,భవాని, సల్లా గార్డెన్,వీర శైవ,తదితర పక్షన్ హల్స్ లో జరిగిన పెండ్లి వేడుకల్లో పాల్గొని నూతన వదువరులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆశీర్వాదించారు.ఉదయం నుండి సాయంత్రం వరకు ఆయన బిజీబిజీగా గడిపారు,ఎమ్మెల్యే వెంట డీసీసీబీ జిల్లా వైస్ చెర్మన్ రవి గౌడ్,మురళీకృష్ణ గౌడ్ నేతలు ధార సింగ్,బాల్ రెడ్డి,నర్సిములు, అజయ్ ప్రసాద్,శంకర్ రెడ్డి,వెంకట్ రాంరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని.

# చెంచుల అభివృద్ధికి ఇందిరా గిరి సౌర జల వికాసం పథకం : ఎంపీ మల్లు రవి



ఆమనగల్లు మేజర్ న్యూస్( మే 14) రాష్ట్రంలో చెంచుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 12,600 కోట్ల రూపాయలతో ఇందిరా గిరి సౌర జల వికాసం పథకం అమలు చేస్తున్నట్లు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి చెప్పారు. బుధవారం ఆమనగల్లు లో పీసీసీ సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు మంగ్లీ రాములు తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గిరిజనులు, చెంచుల సంక్షేమం ఆర్థిక అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని పేర్కొన్నారు. చెంచులకు ప్రభుత్వం ఇచ్చిన పోడు భూములను సాగులోకి తెచ్చేందుకు ఇందిరా గిరి సౌర జల వికాసం పథకం కింద బోరు మోటర్లు, సోలార్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా అమలు చేసే ఇందిర గిరి సౌర జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్కర్నూల్ జిల్లా మున్ననూరులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు హాజరవుతున్నట్లు మల్లు రవి వివరించారు. గత ప్రభుత్వం చెంచు గిరిజనులను నిర్లక్ష్యం చేయడంతో ఆర్థికంగా అభివృద్ధి చెందలేదని ఆయన ఆరోపించారు. పోడు భూములకు పట్టాలు ఇచ్చిన సాగునీటి వసతి లేక ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదన్నారు. వారి ఆర్థిక అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పోడు భూములకు సాగు లోకి తెచ్చేందుకు ఇందిర గిరి సౌర జల వికాసం పథకం రూపొందించి అమలు చేయడానికి కార్యాచరణ రూపొందించినట్లు మల్లు రవి చెప్పారు. ఈ పథకం కింద పోడు భూముల పట్టాలు పొందిన సాగునీటి వసతి లేని గిరిజన రైతులందరికీ మేలు జరుగుతుందని చెప్పారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద చెంచులకు 10 వేల ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వ నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.పథకం ప్రారంభ కార్యక్రమానికి చెంచు గిరిజనులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మల్లు రవి కోరారు.సమావేశంలో కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మానయ్య, నాయకులు ఖాదర్ ఖాద్రి, రాఘవేందర్, కోట కృష్ణయ్య, చంద్రయ్య, రమేష్, అంజి నాయక్, కృష్ణ, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 14): షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల 1990-92లో ఇంటర్‌విద్యను పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు బుధవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వపు అధ్యాపకులను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. దాదాపు 35ఏళ్ల తర్వాత కలుసుకోవడం ఆనందంగా ఉందని కొనియాడారు. షాద్‌నగర్ పట్టణంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థానంలో నూతనంగా కళాశాల భవనం నిర్మాణమవుతున్న సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరువేసుకునే క్రమంలో విద్యార్థులంతా ఏకమైనట్లు వివరించారు. అందరం కలిసి కళాశాల ప్రగతికోసం తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు జివ్వ సుధాకర్, జూపల్లి చంద్రశేఖర్, ఆశీర్వాదం, హరీశ్వర్, ముఖుందరెడ్డి, ఠంకసాల శ్రీనివాస్, బండ శ్రీనివాస్, రాజేందర్, వరలక్ష్మి, మాధవీలత, ప్రసన్న, శ్రీలత, అరుణ, వసుధ, స్వర్ణలత, మాధవి, సుజాత, రామలక్ష్మి, మంజు, జివ్వ మాధవి, ప్రభావతి, జ్యోతి, రేఖ, వనజ, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం అభివృద్ధి ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మండ్లీ రాములు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే14) ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహ ల ఆధ్వర్యంలో గత పది రోజులుగా రైతులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం అభినందనీయమని మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మంగ్లీ రాములు చెప్పారు. బుధవారం అన్నదాన శిబిరాన్ని సందర్శించి రైతులకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నుముక అని వారికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయటం మన బాధ్యత అని పేర్కొన్నారు.రైతులు గురించి ఆలోచన చేసే వారికి, అన్నదానం చేసిన వారికి సమాజంలో గౌరవం, గుర్తింపు ఉంటుందని ఆ ఘనత దక్కించుకున్న మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి యాట గీతా నర్సింహ కు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రోత్సవంలో బాగంగా రైతు భరోసా, సన్నాలకు 500 రూపాయలు బోనస్, వర్షాలకు దెబ్బతిన్న పంటలకి నష్ట పరిహారం, తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేస్తూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోనే 2 లక్షల రుణమాఫీ, రైతులకి మద్దతు ధర అనేక రైతు సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు . కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, మార్కెట్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, సిబ్బంది వినోద్,శరత్,రాములు,కిరణ్, శంకర్,విటాయిపల్లి మాజీ సర్పంచ్ పర్వతాలు, మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్, నాయకులు ఎండి గౌస్ పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 14) : శంషాబాద్ మున్సిపల్ లోని మండల కార్యాలయంలో 53 మంది లబ్ధిదారులకు 53 లక్షల 6 వేల నూట నలభై ఎనిమిది రూపాయల విలువ చేసే షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, తాసిల్దార్ రవీందర్ దత్ మండల అభివృద్ధి అధికారి మున్ని, మండల పార్టీ సీనియర్ నాయకులు చంద్రారెడ్డి గారు తన్విరాజు పాల్గొన్నారు.

# మాచన్ పల్లి గ్రామంలో విద్యుత్ మరమ్మతులు చేయండి



షాబాద్ మేజర్ న్యూస్ ( మే 14 ) :షాబాద్ మండల పరిధిలోని మచనన్ పల్లి గ్రామంలో గ్రామానికి ఏర్పాటుచేసిన ట్రాన్స్ఫార్మర్ యంత్రాలు సరిగా పనిచేయకపోవడం కారణంగా విద్యుత్ సరఫరా లో సమస్య వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . అర్ధరాత్రి ట్రాన్స్ఫార్మర్ వైర్లు కాలిపోయి విద్యుత్ సరఫరా నిలిచిపోతున్నట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పాటించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి మాచినపల్లి గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# వీరసముద్ర ము, లచంపేట గ్రామాలలో బిసి సేన మహిళా కమిటీలు

## - ప్యా ట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎన్నిక



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( మే:15): మండల పరిధిలోని వీరసముద్రా ము, గ్రామము లో అధ్యక్షులుగా జానంపేట యాదమ్మ, ఉపాధ్యక్షులుగా పర్వతాపుర్ యాదమ్మ, ప్రధాకార్యదర్శి గా జే. కవిత. కార్యదర్శిగా టీ. యాదమ్మ. కోశాధికారిగా జే, మంజుల ను ఎన్నుకోవడం జరిగింది అని జయ శ్రీకాంత్ తెలిపారు. లచంపెట గ్రామ అధ్యక్షురాలిగా బోయ వెంకటమ్మ, ఉపాధ్యక్షులుగా బి పాషా, కార్యదర్శిగా కమ్మరి పేట మనిల, కోశాధికారిగా కావలి వీరమని, నీ ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జూపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడు తు మన బి సి ల నాయకుల అలసత్వం వల్లనే బి సి లు వెనుకబాటుకు గురియార నీ చంద్రశేఖర్ అవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి నుంచైనా మన బి సి లు ప్రతి విషయంలో చురుకుగా పని చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపధ్యక్షుడు పశువుల ప్రశాంత్, కత్తి చంద్రశేఖర్, నియజక వర్గ యువజన అద్యక్షులు పాలధి శ్రీనివాస్, పరుక్ నగర్ మండల అద్యక్షులు మేకల వెంకటేష్, చెన్న బాలరాజు శ్రీనివాస్ మరియు అయాగ్రమాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి మక్తమాధారం మాజీ సర్పంచ్ ఆర్థిక చేయూత

కద్తాల్, మేజర్ న్యూస్ ( మే 14): కద్తాల్ మండలం మక్తమాధారం గ్రామానికి చెందిన బట్టు యశోద గతకొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 13సాయంత్రం 5 గంటలకు మృతి చెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న మక్తమాధారం మాజీ సర్పంచ్, ముదివెంటి సులోచన సాయిలు బుధవారం స్థానిక నాయకులతో కలిసి బట్టు యశోద మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి 4వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ స్థానికులు బొద్దు కృష్ణయ్య మాజీ వార్డు సభ్యులు, నాయకులు జెనీల్ కుమార్, మహేష్ గౌడ్ , యాదగిరి, కవిత జంగయ్య సత్తయ్య , సాయిలు రాములు శ్రీరాములు బిక్షపతి శ్రీకాంత్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

